
డిటెక్టివ్ కథల పోటీలో కన్సొలేషన్ బహుమతి రూ. 116/- [illegible] కథ




నెహ్రూ జూలాజికల్ పార్క్‌లోకి లైనుగా వెళుతున్నారు పిల్లలందరూ. ముందూ, మధ్యన, వెనక వారి వారి క్లాస్ మిస్‌లు వున్నారు.

ప్రతి సంవత్సరం "వీనస్ కాన్వెంటు" పిల్లలు యిలా రావడం పరిపాటి. ఆ కాన్వెంటులో సీటు దొరకడం సామాన్యులకు అసాధ్యం. లక్షాధికార్లు, లక్షలు సంపాదించగలవాళ్ళ పిల్లలు మాత్రమే అక్కడ చదువుతున్నారు. వారి అంతస్థుకు తగినట్లు ఫీజుంటుంది. ఆ ఫీజుకు తగినట్లే క్రమశిక్షణ, విద్యాబోధన వుంటుంది.

పిల్లలకు అక్కడ వున్న జంతువుల గురించి వారి క్లాస్ టీచర్లు వివరంగా చెబుతున్నారు.

అంతలో వారితోపాటే లోనికి వచ్చిన ఒక యువకుడు, యింకా తేలిక భాషలో పిల్లలకు బాగా అర్థమయ్యేలా, రకరకాల పోజులు పెడుతూ జూ లోని వాటిని గురించి చెబుతున్నాడు. పిల్లలు కూడా అతను చెప్పే పద్ధతికే ఆకర్షితులయ్యారు.

తానొక గైడ్‌ననీ, కనుక తననే పిల్లలకు చెప్పనియ్యమనీ టీచర్లని కోరాడు. అదే చాలనుకొని టీచర్లు సరేనన్నారు.

అతను జంతువుల పుట్టుపూర్వోత్తరాలు, వాటి ఆహార విహారాలు అహ్లాదంగా పిల్లలను నవ్విస్తూ, కవ్విస్తూ మరీ వినిపిస్తున్నాడు.

ఓ చిన్నబాబు సరిగ్గా నడవలేకపోతున్నాడు. అతనిని టీచర్ చెయ్యి పట్టుకుని నడిపిస్తుంది. తనకు యివ్వమంటూ ఆ బాబు చెయ్యి అందుకోబోయాడు గైడ్. "బాబు మీ అంత స్పీడుగా నడవలేడు! పైగా భాగ్యనగరం జమీందారుగారి యేకైక మనవడు" అంది.

"అమ్మమ్మో! జమిందారుగారి మనవడే! మరి కింద నడిపిస్తారేంటండీ! నే యెత్తుకుంటా రా నాన్నా!" అంటూ బాబును యెత్తుకొనే, ముందు నడుస్తూ, పక్షులు, కోతులు, నెమళ్ళు, కొంగలు బాతులు, ఖడ్గమృగాలు, ఏనుగులు, యెలుగుబంట్లూ చూపుతూ వివరిస్తున్నాడు.

పులుల విభాగానికి వచ్చారు. అన్నీ వివరిస్తున్నాడు. అంతలో యెక్కడినించోకొని తేబడిన ఒక 'తెల్లపులి' బోనులో కనిపించింది. దానిని యింకా పులులదొడ్డిలోకి పంపలేదు. చక్రా



## అంతరం

మా
చెమట చుక్కలు
జల్లులై
సెలయేళ్ళై
నదీనదాలై
ఆడుతూ, పాడుతూ
నీ గోదాములో చేరాయి
అడక్కుండానే ఇస్తాం. మేము
అందుకే మా మనసు
మధుర పానీయం

అణు సంధానంలో
అగ్నిపర్వతాలై
సూర్యకిరణాలై
నీపై దండెత్తితేగాని
నీ కుటిల సముద్రం నుండి
మబ్బుల్లోకి
మంచినీళ్ళు రావు
అందుకే నీ మనసు
ఉప్పు కషాయం.

—ఇసుకపల్లి అనూరాధ

ఫోటో: చిరంజీవి, గుంటూరు

లున్న బోనులోనే వుంది. ఒక పనివాడు దానిని మరొక అరలోనికి పంపి పెంటికలు యెత్తుకున్నాడు, గైడువాన్ని గురించి అడిగి అతని చేతిలో రెండు రూపాయల నోటు పెట్టాడు. మెల్లిగా పిల్లలను దగ్గరకు పిలిచి పులిని గురించి వివరించాడు. పనివాడిని బోను బయటకి రమ్మని తాను చేతుల్లో వున్న బాబుతో సహా బోనులోకి దూరాడు. పులిని కవ్వించి గాండ్రింప జేశాడు. కొందరు ఆ గాండ్రింపుకి భయపడితే, మరికొందరు సంబరపడ్డారు. టీచర్లు కూడా సంతోషంగా చూస్తున్నారు.

అంతలో లోనుండి బయట కటకటాల తలుపుని, వక్కసారిగా కిందికి లాగాడు. లోపలి అరలోని కటకటాల తలుపుని కొంచెం తెరిచాడు.

అదిచూచి టీచర్లు కెవ్వుమన్నారు. పనివాడు పరారయ్యాడు పిల్లలు భయభ్రాంతులయ్యారు.

గైడ్ వక టీచరుని పిలిచాడు. "నేను చెప్పినట్టు చెయ్యకపోతే యీ బాబుని తెల్లపులికి బలిచేస్తాను!" అంటూ బాబుని కాస్త తెరిచిన తలుపుకేసి చూపాడు.

పులి గాండ్రుమంది. బాబు కెవ్వుమన్నాడు.

"నో! నో! ప్లీజ్ నో! యేంచెయ్యాలో చెప్పు!" గుండె లదిరేలా అరిచింది టీచర్!

బాబుతో సహా గైడు పులిబోను మొదటి అరలో వున్నాడు. రెండవ అరలో కొత్త 'తెల్లపులి' గాండ్రుమంటూంది. తాళాలు పడని కటకటాల తలుపు తెరచి, బాబుని లోపల పారెయ్యడానికి వీలుగా వుంది.

టీచర్లు గగ్గోలు పెట్టారు. పిల్లలు గందరగోళంతో చెల్లాచెదరవుతున్నారు. ఈలోగా చూడడానికి వొచ్చిన జనం కూడా అక్కడ గుమికూడసాగారు.

"ఈ బాబు తల్లిదండ్రుల్ని వెంటనే రప్పించు-వక్క పోలీసు కూడా రాకూడదు. యే మాత్రం నాకు అనుమానం కలిగినా జమీందారుగారి యేకైక మనుమడు తెల్లపులికి ఆహారం అయిపోతాడు, ఖబడ్దార్!" గైడ్ అన్నాడు.

"అలాగే! అలాగే కానీ బాబునియేం చెయ్యకు" యేడుపు నాపుకుంటూ అంది టీచర్.

వెంటనే పరుగు పెట్టింది. రిసెప్షన్‌లో జరిగింది చెప్పి, అక్కడినించే ఫోన్ అందుకుంది. ప్రిన్సిపాల్‌కి జరిగింది యేడుస్తూ చెప్పింది. బాబుని ఆ దొంగ గైడ్ చేతికిచ్చినందుకు ప్రిన్సిపాల్ చివాట్లు పెట్టారు.

మరో అర్ధ గంటలో జూ ముందు ఆగింది కారు. గేట్లు మూయబడ్డాయి. జనాన్ని బయటకు పంపేస్తున్నారు.

వీనస్ కాన్వెంట్ ప్రిన్సిపాల్ బాబు తల్లి దండ్రులను వెంటబెట్టుకొచ్చారు. అది తెలుసుకొని కారుని లోపలికి పోనిచ్చారు.

పిల్లలంతా యేడుస్తున్నారు చెట్ల కింద. టీచర్లు పరుగు పరుగున యెదురొచ్చారు.

యేడుస్తున్న బాబు తల్లిని, ఆందోళన చెందుతున్న తండ్రిని, ప్రిన్సిపాల్ వెంటబెట్టుకొని పులిబోను దగ్గరకు తీసుకొచ్చారు. "ఇదిగో! బాబు పేరెంట్సు వచ్చారు!" అంది టీచర్.

అప్పటికే రుమాలును మూతి, ముక్కు కనబడకుండా కట్టుకున్న గైడ్ బాబుని చూపి, తల్లితండ్రులను దగ్గరకు రమ్మన్నాడు. అక్కడున్న జనమంతా, తల్లితండ్రులు మినహా వెళ్ళిపోవాలన్నాడు.

వాడు కోరిన మీదట అంతా వెళ్ళారు!

"ఈ పులి బోనుని మీ కారుకి కట్టి గోల్కొండ వైపు తీసుకెళ్ళండి. నేను ఆపమన్న చోట ఆపండి!" ఆజ్ఞాపించాడు.

బాబు శ్రేయస్సు దృష్ట్యా మౌనంగా గైడ్ ఆర్డర్లను శిరసావహించారు.

కారు సాగింది. గేటు దాటింది. రోడ్డు అందుకుంది. గోల్కొండ దాటిపోయింది. నిర్మానుష్యంగా వున్న వక మరుగు ప్రాంతంలో కొచ్చేసరికి గైడ్ ఆజ్ఞతో కారు ఆగింది.

"బోనును యిక్కడ విడిచి వెంటనే వెళ్ళి అయిదు లక్షల రూపాయలు బ్రీఫ్ కేస్‌లో పెట్టుకుని చీకటిపడకముందే రావాలి. ఆయుధాలు తేకూడదు. పోలీసులకు చెప్పకూడదు! డబ్బు ఒక్క రూపాయకూడా తగ్గకూడదు. వాటితోపాటు వక పెద్ద తాడు, ఒక కారు కావాలి. మొదట నాకు తాడు యివ్వాలి. దానిని యీ లోపల తలుపుకు కట్టి మీబాబును బోనులో వుంచి, నేను బయటికి వస్తాను. తాటికొస నా చేతిలో వుంటుంది. కార్లో స్టీరింగ్ ముందు బ్రీఫ్ వుంచాలి. నేను కారెక్కి లెక్క చూస్తాను. సరిగ్గా వుంటే నేను కార్లో వెళ్ళిపోతాను. మీరు బాబుని బోనులోనుంచి తీసుకెళ్ళండి! యేమాత్రం తప్పు జరిగినట్లు నాకు అనుమానం కలిగినా, తాడు లాగుతాను. తెల్లపులి బాబు వున్న బోనులోకి వచ్చి, మీబాబుని" అంటూండగా "వద్దూ వద్దూ! అంతమాట వద్దు! నీకు అయిదు లక్షలు కాదు పదైనా యిస్తాను. నా బాబుని వదిలెయ్యి!" తల్లి యేడ్చింది.

"సరే! వెళ్ళండి! బీకేర్‌ఫుల్"

కారు నుంచి పులి బోను వేరు చేసి, కార్లో సిటీకేసి బయలుదేరారు-తల్లిదండ్రులు.

* * *

అంతా విని కాసేపు ఆలోచించాడు డిటెక్టివ్ గౌతమ్. "సరే! మీ బాబుకి యెలాంటి అపాయం కలక్కుండా కాపాడాలి! అంతేగా!" అడిగాడు.

"అవునండి! యెంత ఖర్చయినా పర్వాలేదు! పోలీసులు రాకూడదు! బాబు మాకు క్షేమంగా దక్కాలి!" తండ్రి అన్నాడు.

"మీరు వెంటనే వెళ్ళి ఆ అయిదు లక్షల రొక్కాన్ని తీసుకొని యిక్కడికే రండి!-అతను అడిగినట్లు మనం కారు కూడా యివ్వాలికదా? కనుక రెండు కార్లు తీసుకెళదాం! మిగతా ప్లాను నేను చెబుతాను!" అన్నాడు డిటెక్టివ్ గౌతమ్.

"అలాగే!" అంటూ వారు వెళ్ళగానే, గౌతమ్ తనకారులో రివ్వున బయటికి దూసుకుపోయాడు.

* * *

గంట గడిచేసరికి బాబు తల్లి దండ్రులు, అయిదు లక్షలు బ్రీఫ్ కేస్‌లో పెట్టుకొని, గౌతమ్ ఆఫీసుకు వచ్చారు. అతని టేబులు మీద బ్రీఫ్ పెట్టారు.

"దీంట్లో అయిదు లక్షలున్నాయిగా?" అడిగాడు.

అవునన్నాడు తండ్రి.

"ఇప్పుడు మీరు వెంటనే బయలుదేరి, అతనిని కలిసి, ఒక చిన్న అబద్ధం ఆడాలి! కొంచెం డబ్బు తక్కువైందని, అందువల్ల మా బావమరిదిని ఆ తరిగిన డబ్బు తీసుకురమ్మన్నానని, ఈ సంగతులేవీ అతనికి చెప్పలేదని వాడిని మీరు నమ్మించాలి! మీరు వెళ్ళిన అయిదు నిమిషాలకి నా కారులో ఈ బ్రీఫ్‌ని తెస్తాను! అతను కోరిన విధంగా ఇద్దాం! మిగతా పనులు నేను చేస్తాను! ఓ.కే? ....మీరు బయల్దేరండి" గౌతమ్ అన్నాడు.

"మీరు త్వరగా రావాలి! లేకపోతే వాడు....?"

"డోంట్ వర్రీ! మీరు బయల్దేరండి!" సాగనంపాడు గౌతమ్.

* * *

ఆనోటా ఆనోటా యీ బ్లాక్ మెయిల్ వార్త జంటనగరాల్లో పాకిపోయింది. సిటీ పోలీసుకి కంప్లయింటు రాలేదు.

బాబు తలి దండ్రులను చూచి కొండంత ఆశతో బోనులో కూర్చున్న గైడ్ బాబుతో సహా లేచి నిలబడ్డాడు.

కారు బోను దగ్గర ఆపి, తల్లిదండ్రులు దిగివచ్చి, గౌతమ్ చెప్పిన మాటలు చెప్పారు.

గైడ్ మండిపడ్డాడు దీంట్లో యేదో కుట్ర వుందన్నాడు. బాబుని పక్కచేత్తో పైకి లేపి, పులికి దగ్గరగా చూపించాడు. అది ఆకలి మీదుందేమో, గాండ్రుమంటూ పంజా విసిరింది. బాబుతోపాటు, తల్లి "బాబూ!.... వద్దు! వద్దు!" అంటూ తల బాదుకుంది.

తండ్రి ఎన్నో విధాల నచ్చచెప్పాడు. గైడ్ అడిగిన తాడు కూడా తెచ్చామని, దానిని అతనికి అందించాడు.

కుర్రవాడిని బోనులోనే వదిలాడు గైడు. వాడు యేడుస్తూ, నలుమూలలా పరిగెత్తసాగాడు. వాడు వెళ్ళినవైపే పరుగుపెట్టింది తల్లి యేడుస్తూ.

గైడు పులి బోనుకు తాడు కట్టి, ఆ కొనలు చేత్తో పట్టుకొని, కాస్త లాగి చూచాడు. లోపలి తలుపు కదిలింది. 'ఓ.కే' అనుకున్నాడు.

అంతలో గౌతమ్ కారు వచ్చి పక్కన ఆగింది. గైడ్ బాబుని దగ్గరకు తీసుకున్నాడు. గౌతమ్ కారు దిగాడు. తన వద్ద పిస్తోలు, తదితర ఆయుధాలు లేవని ఋజువు చెయ్యమన్నాడు గైడు. అలాగే అన్నీ చూపాడు గౌతమ్. డబ్బు గురించి అడిగాడు గైడు.

గౌతమ్ బ్రీఫ్‌కేసు పులిబోను దగ్గరకు తెచ్చి, బ్రీఫ్



## పరిచయం



పేరు : సోమరౌతు విజయనరసింహప్రసాద్
కలం పేరు : "ప్రణవి"

తల్లితండ్రుల పేర్లు : సత్యవతీదేవి. నరసింహారావు.

పుట్టిన ఊరు 1944వ సంవత్సరం. తెనాలి తాలూకాలోని ఎరుకలపూడిలో.

చదువు : స్వగ్రామంతోబాటు. దుగ్గిరాల. కొలకలూరు. తెనాలి. మద్రాసులలో చదివినా యింకా ఎం. ఎ. పూర్తి కావలసివుంది.

వృత్తి : మద్రాసు ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్‌లో ఆడిటర్. మద్రాసు నివాసం.

వ్యాపకం: రచన మరియు సాంస్కృతిక కార్యకలాపాలు.

విశేషాలు: తల్లి. భార్య. ఇద్దరాడపిల్లలుగల చిన్న కుటుంబం. పన్నెండు నవలలు. పాతిక పైబడ్డ కథలు. కొన్ని వ్యాసాలు. గేయాలు ప్రచురితాలు.

'మరుమలర్చి' అనే బహుభాషా సాహిత్యసంఘానికి అధ్యక్షుడిగాను. ఐ.ఏ. ఎ.ఐ. ఎంప్లాయీస్ యూనియన్‌కి ఉపాధ్యక్షుడిగాను. దక్షిణభారత పిపీ రచయితల సమాఖ్యలో సభ్యుడిగాను గౌరవ పదవులు నిర్వహిస్తున్నాను. ఫ్రీలాన్స్ జర్నలిస్టుని కూడా. లోగడ రెండు తెలుగు చిత్రాలకు పాటలు. హాస్య సంభాషణలు వ్రాశాను.

ప్రస్తుతం శ్రీ ఎస్. డి. లాల్‌గారి దర్శకత్వంలో మూడు చిత్రాలకు రచనా బాధ్యతలు నిర్వహిస్తున్నాను.

"ఆంధ్ర జ్యోతి" ద్వారా ప్రప్రథమంగా బహుమతి పొందడం నాకెంతో సంతోషాన్ని కలిగించింది. వారికి నా ధన్యవాదాలు.

—'ప్రణవి'

కున్న గుడ్డకవరు తొలగించి పైన అద్దంలోంచి కనిపిస్తున్న డబ్బుల కట్టని చూసాడు! "అయిదు లక్షలు! లెక్కపెట్టుకో!" అన్నాడు.

అంతలో తండ్రి ఆ బ్రీఫ్ తీసుకొని తనకారు స్టీరింగు ముందు పెట్టాడు గైడ్ కోరిక ప్రకారం

గైడ్ వారిని దూరంగా వెళ్ళమన్నాడు. తర్వాత బాబుని బోనులో వదిలి వాడియేడ్పును లెక్కచెయ్యకుండా. బయటి తలుపు తెరచుకొని. బయటపడి. వెంటనే తలుపుమూసి. ఆ తాడు చేత్తో పట్టుకొని. కారు డోర్ తెరిచాడు. సీటుమీద బ్రీఫ్ వుంది.

ఒకసారి నలువైపులా పరిశీలించాడు. తల్లి దండ్రులు. గౌతమ్ దూరంగా నిలబడి చూస్తున్నారు. బాబు బోనులో అల్లాడి పోతున్నాడు. పులి గాండ్రిస్తూంది.

ఓ చేతో తాడు పట్టుకుని. వో కన్ను బయట పరిసరాల మీద వేసి. మరో చేత్తో బ్రీఫ్ తెరిచి లోపల చెయ్యిపెట్టాడు.




మరుక్షణంలో 'ఝుయ్' మంటూ తేనెటీగలు లేచి. అతని చెయ్యి, ముఖం చుట్టుముట్టి. కుట్టసాగాయి. అదే సమయంలో రెండు త్రాచు పాములు అతని చేతిమీద పడి. పడి కాటేశాయి. వాటిని చూచి. "అమ్మా! అమ్మా! నేను చచ్చాను బాబోయ్!" అంటూ చేతిలోని తాడు వదిలి. కిందకు ఒరిగిపోయాడు.

కొంచెం సేపయ్యాక. తల్లిదండ్రులూ. గౌతమ్ పరుగున వచ్చి బోనులోని బాబుని బయటకు తీసి, బోను వెలుపల తాళం వేశారు. బాబుని తల్లి గుండెలకు హత్తుకుంది.

గైడ్‌ని కుట్టి తేనెటీగలు యెగిరిపోయాయి. రెండు పాములూ జారుకున్నాయి. బ్రీఫ్‌ని మూసి. వెనుక సీట్లో పడేసి. గైడ్‌ని పక్కకి జరిపాడు గౌతమ్.

"మీరు వెళ్ళాక నేను కోరలు పీకిన రెండు త్రాచులను కొని. బ్రీఫ్‌లో పెశాను. ఒక తేనెపట్టు మధ్యలో యిరికించి. కింది అరలో డబ్బు పేర్చాను. అదే వాడికి చూపాను! దట్సాల్! సింపుల్! వీడు బావడు. అనుభవంలేని "పిల్ల కాకి". హాస్పిటల్‌కి తీసుకెళ్ళి, ఆ పైన పోలీసులకు అప్పగిస్తా! మీరు పదండి! మీ డబ్బు మా యింట్లో భద్రంగా వుంది!" అన్నాడు గౌతమ్.

రెండు కార్లూ సాగాయి. ●

### అంకితం

నా ఇటీవలి రచనలకు ప్రథమశ్రోత. విమర్శకురాలు అయిన 12 సంవత్సరాల మా పెద్ద కుమార్తె "పావని" విన్న ఆఖరి కథ "పిల్లకాకి". అనారోగ్యంతో బాధపడి అగస్టు 1వ తేదీ రాత్రి 1-35 నిమిషాలకు యీ బాధామయ ప్రపంచాన్ని శాశ్వతంగా విడిచి. మా గుండెల్లో నిలిచిపోయిన ఆ దివ్య స్మృతికి యీ కథ "అంకితం"

—'ప్రణవి'